నమస్తే తెలంగాణ
రాజన్న సిరిసిల్ల
5 | కరీంనగర్, గురువారం 25 ఏప్రిల్ 2024 | RAJANNA SIRCILLA

తంగళ్లపల్లి మండలం తాడూరులో దగ్ధమైన తాటివనాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

# వినోదన్నను గెలిపించుకుందాం

- గడపగడపకూ వెళ్దాం.. కేసీఆర్ పథకాలను వివరిద్దాం
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుదాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సిరిసిల్లలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల కార్యకర్తలతో సమావేశం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): 'బీఆర్ఎస్‌కు ప్రజల్లో ఆదరణ ఉన్నది. అందరూ మనవైపే ఉన్నరు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయావకాశాలు మనకే ఉన్నయి.' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గడపగడపకూ వెళ్లి ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుదామని, కేసీఆర్ పాలనలో ప్రవేశపెట్టిన పథకాలను వివరించి కరీంనగర్ అభ్యర్థి బీ వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని విజ్ఞప్తి చేశారు. వచ్చే నెల 10న సిరిసిల్లలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు తంగళ్లపల్లి మండలం తాడూరుకు చేరుకున్న ఆయన, గ్రామంలో ప్రమాదవశాత్తూ దగ్ధమైన ఈత వనాలను పరిశీలించారు. తమను ఆదుకోవాలంటూ గౌడ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేయగా, వారికి 'నేను న్నా'నంటూ భరోసా ఇచ్చారు. అనంతరం పలు కార్యక్రమాలకు హాజరై సిరిసిల్లకు చేరుకున్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి క్లస్టర్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బీ వినోద్‌కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని కోరారు. అధికారంలో ఉన్నప్పుడు అనేక విధాలుగా లబ్ధి పొందిన స్వార్థ నాయకులే పార్టీని వీడుతున్నారని, పోయినోళ్ల గురించి బాధపడాల్సిన అవసరం లేదన్నారు. పల్లెపల్లెలో చురుకైన కార్యకర్తల్ని తయారు చేసుకుందామన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా వెన్నంటి ఉంటానని, భవిష్యత్ మనదేనని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్‌పై ప్రజలకు ఎంతో అభిమానం ఉన్నదని, అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు ఓటు ఎందుకు వేయలేదని మనస్తాపం చెందుతున్నారని చెప్పారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు పొందిన వారంతా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని ముందుగానే ప్రకటించిందని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో? ఇంకా ప్రజలకు తెలియని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని, అవి చీకటి దోస్తులంటూ విమర్శించారు. బండి సంజయ్‌ని గెలిపించేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థి ని నిలబెట్టిందన్నారు. సంజయ్ ఐదేండ్లలో జిల్లాకు చేసిందేమిటని నిలదీశారు. సిరిసిల్ల నేతన్నల కోసం ఒక్క పనైనా చేశాడా..? అన్ని ప్రశ్నించారు. మత రాజకీయాలు తప్ప అభివృద్ధిపై ఊసెత్తని బండికి ఓటేసి నష్టపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీగా వినోద్ గెలిస్తే జిల్లాను మరింత అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. సమావేశంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, పార్టీ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగారావు, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి జడ్పీటీసీలు చీటి లక్ష్మణ్ రావు, గుగులోత్ కళావతి, ఎంపీపీలు పిల్లి రేణుక, మాలోతు బూలా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిగురుమామిడిలో మాట్లాడుతున్న కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్

# బండి.. ఎంపీగా ఏం చేసినవ్?

కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బీ వినోద్‌కుమార్

చిగురుమామిడి/సైదాపూర్ ఏప్రిల్ 24 : 'కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ చేసిందేంటో చెప్పు? బడికో, గుడికో నిధులు తెచ్చినవా..? అభివృద్ధి పనులకు కనీసం ఐదు రూపాయలైన మంజూరు చేయించినవా..? చెప్పు' అని కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. బండి అసమర్థుడని, మళ్లీ ఓటేస్తే ప్రజలను నట్టేట ముంచుతాడని మండిపడ్డారు. బుధవారం ఆయన చిగురుమామిడి, సైదాపూర్‌లో మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీశ్, రసమయి బాలకిషన్‌తో కలిసి రోడ్‌షోలు నిర్వహించారు. ఆయాచోట్ల కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను తనదైన శైలిలో ఎండగట్టారు. ఆ రెండు పార్టీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. మతాన్ని అడ్డుపెట్టుకొని గెలిచిన సంజయ్ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్‌లో అభివృద్ధిని పరుగులు పెట్టించానని చెప్పారు. మరింత అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను ఢిల్లీకి పంపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్‌లో మెరిసిన కరీంనగర్

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 24: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కరీంనగర్ రాష్ట్ర స్థాయిలోనే టాప్‌లో నిలిచింది. ఫస్టియర్ ప్రథమలో ఐదు, సెకండియర్‌లో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నది. మొదటి సంవత్సరంలో కరీంనగర్ జిల్లా నుంచి 15058 మంది పరీక్షకు హాజరు కాగా, 9548 మంది (63.41 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 13వ స్థానంలో నిలిచిన రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 3542 మంది పరీక్షకు హాజరు కాగా, 2047 మంది (57.79 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 25వ స్థానంలో నిలిచిన జగిత్యాల జిల్లా నుంచి 5717 మంది పరీక్షకు హాజరు కాగా, 2955 మంది (51.69 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే 31వ స్థానంలో నిలిచిన పెద్దపల్లి జిల్లా నుంచి 4120 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 1908 మంది (46.31 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

**ప్రథమలో ఐదు, ద్వితీయలో నాలుగోస్థానం**

**సెకండియర్ ఫలితాల్లో**

సెకండియర్ ఫలితాల్లో కరీంనగర్ 4వ ర్యాంకును కైవసం చేసుకోగా.. 13407 మంది పరీక్షకు హాజరు కాగా, 9974 మంది (74.39) ఉత్తీర్ణత సాధించారు. అలాగే 16వ స్థానంలో నిలిచిన రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 3180 మంది పరీక్షకు హాజరుకాగా, 2083 మంది (65.5శాతం) ఉత్తీర్ణత సాధించారు. 21వ స్థానంలో నిలిచిన జగిత్యాల జిల్లా నుంచి 5741 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 3691 మంది (64.29) శాతం ఉత్తీర్ణత సాధించారు. 31వ స్థానంలో పెద్దపల్లి జిల్లా నుంచి 4007 మంది పరీక్షకు హజరు కాగా, 2377 మంది (59.32 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

# అల్ఫోర్స్ విజయభేరి

మొదటి సంవత్సరం టాపర్లతో నరేందర్ రెడ్డి

విద్యార్థిని సహనారెడ్డిని అభినందిస్తున్న నరేందర్ రెడ్డి

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియెట్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు జయభేరి మోగించారు. రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. తమ విద్యార్థులు చారిత్రాత్మక విజయం సాధించారని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి కొనియాడారు. కరీంనగర్ వావిలాలపల్లిలోని టైనిటాస్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థులను అభినందించారు. పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనలో అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయయని చెప్పారు.

ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు టీ శ్రుతి 468, సీహెచ్ శ్రీహిత 468, వీ ప్రణవి 468, ఏ శశిప్రీతమ్ 468, కే వర్షిత్ 468, కే రుత్విక్ 468, ఎస్ కార్తికేయ 468, కే స్పృజల్ 468, టీ వర్షిత 468, ఎం శ్రీవర్ష 468, పీజీ ప్రియామృత 468, కే వర్షిణి 468, ఈ ప్రసన్న 468, ఎం రుత్విక 468, జీ లక్ష్మీప్రసన్న 468, కే అభిలాష్ 468 మార్కులు సాధించారు. మొత్తం 16 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో టాప్‌లో నిలిచారు. మరో 65 మంది విద్యార్థులు 467 మార్కులు, 117 మంది విద్యార్థులు 466 మార్కులు పొందారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను బీ నిలీమ 438, మరో ఎనిమిది మంది విద్యార్థులు 437 మార్కులు, 25 మంది 436 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలిచారన్నారు. ఎంఈసీ విభాగంలో టీ అఖిల్ 494 మార్కులతో రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలువగా, ఎం సహస్రరెడ్డి 493, వీ అక్షయ్‌వర్ధన్ 493 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో సృష్టిత 492, బీ గ్రీష్మ 491 మార్కులు పొందారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో వెయ్యి మార్కులకు కే కార్తికాబాబు 993, టీ సాహిత్య 993 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యున్నత స్థానంలో నిలిచారు. అలాగే, హర్షిత 992, బీ నిహారిక 992, ఎం పల్లవి 991, డీ శివాంజలి 991, పీ విశ్వాణి 991, కే మిశ్రా 991, ఎల్ అస్మిత 991, మారియామావిన్ 991, జీ ఉమాకాంత్ 991 మార్కులు పొందారు. మరో 20 మంది విద్యార్థులు 990 అపై మార్కులు సాధించారు. బైపీసీలో విభాగంలో సీహెచ్ నిఖిల్ 990, బీ అమిత 990, ఏ శ్రీనిధి 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్టస్థానంలో నిలిచారు. ఎంఈసీలో ఎం వినమ్రత 974, జీ మహేశ్ కుమార్ 974 మార్కులు, సీఈసీ విభాగంలో నిమ్రా అజ్మీ 978, ఎం నజీర్ 972 మార్కులు సాధించారు.

**ఐటీ రంగంవైపు వెళ్తా**

ఇంటర్‌లో నాకు 993 మార్క్స్ రావడం చాలా హ్యాపీగా ఉన్నది. మా చైర్మన్ నరేందర్ రెడ్డి సార్, లెక్చరర్ల సహకారం మరువలేనిది. జేఈఈలో కూడా మంచి ర్యాంకు సాధిస్తాననే నమ్మకం ఉన్నది. ఆ తర్వాత ఐటీ వైపు వెళ్తా. ఆ రంగంలో రాణిస్తా.

**- సాహిత్య, ఎంపీసీ (993 మార్కులు)**

**ఐఐటీలో మంచి ర్యాంకు సాధిస్తా**

ఇంటర్ మార్కుల ఆధారంగా ఐఐటీలో మంచి ర్యాంకు సాధించాలన్నదే ధ్యేయం. ఇందులో భాగంగా ఇంటర్ పరీక్షల్లోమ మంచి మార్కులు సాధించేందుకు నా తల్లిదండ్రులతో పాటు కళాశాల యాజమాన్యం మరువలేదనిది. ఐఐటీ, ఎన్ఐటీలో సీటు సాధించిన, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం సాధించాలన్నదే నా కోరిక.

**- కార్తీక్ బాబు, ఎంపీసీ (993 మార్కులు)**

# ఎస్వీజేసీ ప్రభంజనం

ఎస్వీజేసీలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 24 : ఎస్వీజేసీ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉన్నత స్థితికి చేరుకోవాలంటే విద్యే ఆయుధమని విద్యా సంస్థల డైరెక్టర్లు తెలిపారు. వావిలాలపల్లిలోని మెయిన్ క్యాంపస్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. బైపీసీలో ఈ దిలీప్ 438 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాడని చెప్పారు. ఎంపీసీలో టీ లిఖిత్ గౌడ్ 467, ఎంఈసీలో ఏ వినయ్ 488, సీఈసీలో ఎం వైష్ణవి 481, టీ కల్యాణి 466, పీ లిఖిత 466, ఎం స్ఫూర్తి 465, ఎస్ లావణ్య 465, సీహెచ్ తేజ రామ్ 465, కే అక్షర 463, కే కార్తీక్ 463, ఎస్ రక్షిత 463, ఎన్ వర్షిత 463, పీ అనన్య 463 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఈ హర్షిత 436, బీ స్ఫూర్తి 435, కే రోహిణి 433, జే పద్మ శ్రీ 433, ఎస్ రిషిత 433 మార్కులు సాధించారన్నారు. అలాగే, సెకండియర్ ఫలితాల్లో జీ గణేశ్ 989, జే సంతోష్ 989, బీ రాహుల్ 989, జీ సాయి భువన 988, జే హర్షిత 987, ఏ అంజు శ్రీ 986, ఎం శ్రీరామ్ 986 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఈ విజయాలకు సహకరించిన తల్లిదండ్రులకు ఎస్వీజేసీ డైరెక్టర్లు మహిపాల్, వరప్రసాద్, శ్రీ రామ్ రెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రినిటీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులను అభినందిస్తున్న ప్రశాంత్ రెడ్డి

# ట్రినిటీ జయకేతనం

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 24 : ఇంటర్ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. కరీంనగర్‌లోని వావిలాలపల్లి కళాశాల ప్రాంగణం (ప్రైమ్ క్యాంపస్)లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఉన్నతమైన విదార్థులను తయారు చేయడంలో ట్రినిటీ విద్యా సంస్థలు ముందుంటాయని చెప్పారు. తమ పూర్వ విద్యార్థి నందాల సాయి కిరణ్ సివిల్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 27వ ర్యాంకు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు యశ్వంత్, మణిదీప్, వైశాలి, ఆసియా నూరిన్, అజయ్, సాత్విక్, రవళి 468 మార్కులు సాధించారన్నారు. అలాగే, షిఫా షకీల్, సాహితి, శ్రావ్య, వైష్ణవి, వైష్ణవి, సంజన, ప్రణతి, శ్రావ్య, హితేశ్, మహేశ్, డేవిడ్ రాజు, నవదీప్, మేఘన, శ్రీవందన 467 మార్కులు, అలాగే మరో 23 మంది 466 మార్కులు పొందారని చెప్పారు. బైపీసీలో సింధు 438 మార్కులు, అంజనీ, సుమయ్య ఫాతిమా, అనీకా ఇస్పాత్, ప్రసన్న, ఆర్ సృజన కుమార్ 437 మార్కులు, అలాగే తొమ్మిది మంది విద్యార్థులు 438 మార్కులు సాధించారన్నారు. సీఈసీ విభాగంలో రమ్య 487 మార్కులు, మేఘనాథ్ 485 మార్కులు, ఎంఈసీ విభాగంలో రిషిక శర్మ 488 మార్కులు సాధించారని వివరించారు. సెకండియర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో ప్రశాంత్ 992 మార్కులు, అభినయ 991, లహరి, శ్రీవిద్య, శ్రీతేజ, ప్రవళిక, మహాలక్ష్మి 990 మార్కులు సాధించారన్నారు. బైపీసీ విభాగంలో విదా హర్మిన్, రాణి, మెం జబీన్ 990 మార్కులు సాధించారని, అలాగే ఆరుగురు 989, నలుగురు 988 మార్కులు సాధించినట్లు చెప్పారు. సీఈసీ విభాగంలో సంజన 976 మార్కులు సాధించిందన్నారు.

శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులతో రమేశ్ రెడ్డి

# శ్రీచైతన్య అద్భుత విజయం

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 24 : ఇంటర్-24 ఫలితాల్లో కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయభేరి మోగించారని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్‌లోని మెయిన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ విజయంలో పాలు పంచుకున్న అధ్యాపక బృందానికి కూడా అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. అంకిత భావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులు నిరూపించారని చెప్పారు. శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుంచి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్‌గా నిలువడం సంతోషంగా ఉన్నదని చెప్పారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం సెకండియర్ ఫలితాల్లో ఎంపీసీలో బూక్య హరిక 988, జీ మహాలక్ష్మి 988, బైపీసీలో ఎం వివేక్ 987, ఎంఈసీలో టీ హారిక 965, సీఈసీలో జే ప్రశాంత్ 972, ఫస్టియర్‌లో ఎంపీసీలో ఆర్ వైష్ణవి 468, జీ శ్రీనిత్య, బీ వర్షిత్, బీ అక్షర, ఎస్ విష్ణువర్ధన్ 467మార్కులు, 466 మార్కులు 14 విద్యార్థులు, బీపీసీలో ఎన్ భార్గవి, ఎస్ మేఘనశ్రీ, ఏ అభ్యుదయ 436, జీ మధుహాసిని 435, ఎంఈసీలో ఆర్ హన్సిక 473, సీఈసీలో ఏ మధుమిత 484 మార్కులు సాధించారన్నారు. అనంతరం శ్రీచైతన్య జూనియర్ కళాశాలలు స్థాపించి నేటికి ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా రమేశ్ రెడి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, మోహన్ రావు, ఏజీఎం శ్రీనివాస్, లెక్చరర్లు పాల్గొన్నారు.